NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

మంగళవారం 24-09-2024

24వ తేదీ నుండి ప్రతి మంగళవారం, బుధవారము గ్రామాలలో పోలం పిలుస్తుంది కార్యక్రమం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 23.

పెద్ద దోర్నాల మండలంలోని అన్ని గ్రామాలలో 24-9-2024 తేదీ నుండి ప్రతి మంగళవారము మరియు బుధవారం రోజు రెండు గ్రామాల చొప్పున పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి.డి. జవహర్ లాల్ నాయక్ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు గ్రామం లోని పంటలను సందర్శించి,రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనితెలిపారు.మంగళవారం రోజున జరిగే కార్యక్రమం,ఉదయం, చిన్న దోర్నాల గ్రామంలో, మధ్యాహ్నం జమ్మిదోనాల గ్రామంలోపొలం పిలుస్తుంది కార్యక్రమంజరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్తెలిపారు.

గోవిందమ్మకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలి

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (23 సెప్టెంబర్)

హాస్పిటల్ నుండి త్వరలో డిశ్చార్జ్ అవుతున్న కల్లుకుంట గోవిందమ్మకు భద్రత కల్పించాలి కల్లుకుంట గ్రామంలో అవమానవీయ ఘటనకు చికిత్స పొందుతూ త్వరలో డిశ్చార్జ్ కాబోతున్న మాదిగ గోవిందమ్మకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించాలని బిఎస్పి రాష్ట్ర కన్వీనర్ మంచాల లక్ష్మీనారాయణ, బి ఎస్ ఎస్ స్టేట్ లీడర్ రామతీర్థం అమ్రేష్, నవ్యాంధ్ర మహిళా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మ లు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష , ఎస్పీ బిందు మాధవ్ లను కలిసి వినతి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో మహిళలు అర్ధరాత్రి నిర్భయంగా తిరగాలని ఎంతోమంది మహానుభావులు ఆకాంక్షించిన కానీ యస్ సి మహిళలకు పట్టపగలే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు, కల్లుకుంట గ్రామంలో యస్ సి మహిళ గోవిందమ్మను వివస్త్ర ను చేసి,చెట్టుకు కట్టేసి అత్యంత పాషవికంగా హింసించిన ఘటన మనం వెలుగులో చూసాం. ఈ ఘటనలో నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించొద్దంటూ, విచారణ పారదర్శకంగా జరపాలని కోరారు. తక్షణమే బిఎన్ఎస్ 109, యస్ సి, యస్ టీ పిఓఎ 3(2)(వి) ,తదితర సెక్షన్లు యాడ్ చేసి, పదుల సంఖ్యలో నిందితులను యాడ్ చేసి రిమాండ్ తరలించాలన్నారు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా గోవిందమ్మకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు, ఒకటి రెండు సంవత్సరాలు కల్లుకుంటలో పోలీస్ పికెటింగ్ ఉండాలన్నారు , గ్రామంలో మినిట్స్ ఆఫ్ రికార్డ్ ఏర్పాటు చేసి శాంతి భద్రతలకు భంగం కలిగించే ముద్దాయిలను ఎంటర్ చేయాలన్నారు, జిల్లా ఉన్నతాధికారులు ప్రతి వారం పర్యవేక్షణ చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో సుమాల చార్లెస్ పాల్గొన్నారు.

నేడే యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కుర్ర శ్రీనివాస్ యాదవ్, పెద్దదోర్నలకు రాక

పెద్ద దోర్నాల నీలగిరి వార్త

బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు లింగాల కాశయ్య ఆహ్వానం మేరకు, రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ యాదవ్ పెద్ద దోర్నాల మండలానికి మంగళవారం వస్తున్నారు అని తెలిపారు.యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పెద్ద దోర్నాల మండలంలోని నటరాజ్ సెంటర్ నందు ఘన స్వాగతం పలకనున్నారు. అయిన ముక్కుల గ్రామంలోని మంతనాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరము లింగాల.కాశయ్య ఇంటిదగ్గర జరిగేఇందులో పాల్గొంటారు అని లింగాల. కాశయ్య తెలిపారు.

గిన్నిస్ బుక్‌లో స్థానం సాధించిన అయిన ముక్కుల గ్రామవాసి, మూల తనుజ, రుత్విక్ రెడ్డి, రిషికేశ్వర్ రెడ్డి

పెద్ద దోర్నాల నీలగిరి వార్త. సెప్టెంబర్ 23.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల మేజర్ పంచాయతీ పరిధిలోని అయిన ముక్కుల గ్రామ నివాసి మూల. తనుజ,రిషికేశ్వర్ రెడ్డి, రుత్విక్ రెడ్డి, విశాఖపట్నంలో జరిగిన స్వేటర్లు తయారీలో పూలంతో స్వేర్లు చేయడంలో పాల్గొని అతి తక్కువ సమయంలో58112 స్వేర్స్ తయారుచేసి," మహిళ మనోవికాస్ " అనే సంఘం కొత్త గిన్నిస్ రికార్డు సృష్టించారు.ఇందులో పెద్ద దోర్నాల మండలం ఆయన ముక్కుల గ్రామానికి చెందిన దోర్నాల మండలానికి, అయిన ముక్కుల గ్రామానికి గర్వకారణం మంచి పేరు తెచ్చారు. మూల వెంకటేశ్వరరెడ్డి,సతీమణి తనూజ వరుసగా ఇది మూడవసారి గిన్నిస్ బుక్ రికార్డును సాధించారు. మూల రుత్విక్ రెడ్డి,(11%ఎతీం%), మూల రిషికేశ్వర్ రెడ్డి,(7%ఎతీం%) కూడాఈసారి గిన్నిస్ బుక్ లో సానం సాధించారు.టీవీలు, సెల్ఫోన్లకు, అలవాటు పడకుండా, ఇంత చిన్న వయసులోనే గిన్నిస్ బుక్ రికార్డును సాధించడము అభినందనీయ%శీ%. గ్రూప్ సభ్యులు 458 మందిలో రిషికేశ్వర్ రెడ్డి అతి చిన్న వయసులో ప్రత్యేకంగా గుర్తింపు గా గిన్నిస్ బుక్ లో స్థానం సాధించారు. దీంతో అయిన ముక్కుల గ్రామ ప్రజలు వారిని అభినందించారు.

వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (23 సెప్టెంబర్)

గ్రామగ్రామాన ఇది మంచి ప్రభుత్వం - ప్రజా వేదికపాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని ప్రజలు భావిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర రెడ్డి అన్నారు. గోనెగండ్ల మండల కేంద్రమైనా నాలుగో రోజు "ఇది మంచి ప్రభుత్వం - ప్రజా వేదిక " కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా మారెమ్మవ్వ గుడిని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీసీ కాలనీలో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ "జయనాగేశ్వర రెడ్డి" . అనంతరం నాలుగో రోజు ఎస్సీ కాలనీలో "ఇది మంచి ప్రభుత్వం - ప్రజా వేదిక" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ చింతలముని నల్లరెడ్డి స్వాముల వారి దశమి శుభాకాంక్షలు తెలియాజేశారు. వృద్ధులకు 4 వేల పెన్షన్ అందించి వారి జీవితాల్లో సంతోషాన్ని నింపారని, మరోవైపు దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని సూపర్ సిక్స్ పథకాలు అన్నిటిని దశలవారీగా నెరవేర్చి తీరుతామని తెలిపారు. వైసీపీ నాయకులకు రేపటితో ఐదేళ్లు పూర్తవుతుందని సూపర్ సిక్స్ పథకాలు చేయలేదని చెబుతున్నారు.. మన ప్రభుత్వం వచ్చి కేవలం 100 రోజులు మాత్రమే అయింది గుర్తు పెట్టుకొని మాట్లాడాలన్నారు.హామీలవారీగా ఒక్కొక్కటి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత మా చంద్రన్న తీసుకుంటారని స్పష్టం చేశారు. వైసిపి ప్రభుత్వంలో ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని ఏం చేశారు చెప్పాలని గత పాలకులను ప్రశ్నించారు. గతంలో తాను రైతుల కొరకు ఎమ్మిగనూరులో ఆర్డీయస్ ప్రాజెక్టును రెండు వేల కోట్లతో మంజూరు చేయించుకుని వస్తే గత వైసిపి ప్రభుత్వం రివర్స్ టెండర్ పేరిట నాశనం చేసిందన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటారని, ప్రతి రైతుకు సాగునీరు అందించే బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

యూట్యూబ్ చానెల్స్‌కి ఖచ్చితంగా అక్రిడేషన్ ఇవ్వాల్సిందే

- టీజేఎస్ఎస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ యాలాల

నీలగిరి వార్త (23 సెప్టెంబర్)

తెలంగాణ అకాడమీ ఛైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు టూరిజం ప్లాజా హోటల్ లో జరిగిన 'యూట్యూబ్ న్యూస్ చానెల్స్ - అక్రిడేషన్స్' రౌండ్ టేబల్ కాన్ఫరెన్స్ కి తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం నుండి వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ యాలాల హాజరయ్యారు. ఈ టేబల్ కాన్ఫరెన్స్ యూట్యూబ్ న్యూస్ చానెల్స్ కి అక్రిడేషన్స్ ఇవ్వడానికి ప్రాథమిక ప్రమాణాలు ఏంటి అనే దానిమీద చర్చ జరిగింది. ప్రింట్ మీడియాకు అలాగే ఎలక్ట్రానిక్ మీడియాకు కొన్ని గైడ్ లైన్స్ ప్రకారం అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తున్నారు. గత దశాబ్దం కాలంగా యూట్యూబ్ వార్తల వ్యాప్తికి శక్తివంతమైన మాధ్యమంగా మారింది.సిటిజన్ జర్నలిస్టులు, మెయిన్ స్ట్రీమ్ మీడియా సంస్థలు కూడా యూట్యూబ్ యొక్క విస్తారమైన ప్రేక్షకులను ఉపయోగించుకున్నాయి. నిమిషాల్లో న్యూస్ అన్నది మిలియన్ల మందిని చేరుకుంటుంది.

ఈ సందర్భంగా ఛైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రింట్ మీడియాకి ఆర్ ఎన్ ఐ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతుంది. సాటిలైట్ చానెల్స్ కి ఏంఐబి నుండి లైసెన్స్ అనేది జారీ చేయబడుతుంది. అలాగే వెబ్సైట్స్ కి కూడా డొమైన్ రిజిస్ట్రేషన్, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నియమనిబంధనలు ఉన్నాయి. కానీ యూట్యూబ్ చానెల్స్ కి మాత్రం ఎలాంటి రిజిస్ట్రేషన్ వ్యవస్థ కానీ ఎలాంటి నియమ నిబంధనలు లేవు కాబట్టి దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణ ప్రభుత్వం యూట్యూబ్ చానెల్స్ కి అక్రిడేషన్ ఇవ్వాలని అనుకుంటుంది. కాన్ఫరెన్స్ కి వచ్చిన వక్తలు తమ తమ అభిప్రాయాలు చెపితే వాటి ద్వారా వచ్చే సూచనలు, సలహాలను పరిగణంలోకి తీసుకొని నియమనిబంధనలు ఏర్పాటు చేస్తామని అన్నారు.

మీడియాలో, వార్తా సంస్థలు తరచుగా నియంత్రణ ఫ్రేమ్ వర్క్‌లకు లోబడి ఉంటాయి, అవి వాస్తవ తనిఖీ, నిష్పాక్షికత మరియు జవాబుదారీతనం వంటి పాత్రికేయ ప్రమాణాలకు ఎంతో కొంత కట్టుబడి ఉంటాయి. వాటికి మ్యానేజ్మెంట్ ఉంటుంది, ఎడిటర్, రిపోర్టర్ వ్యవస్థ ఇలా చాలా ఉంటాయి. వార్తా అనేది ఎక్కడో అక్కడ స్క్రీనింగ్ అవుతుంది. కానీ యూట్యూబ్ లో అలా కాదు. కంటెంట్ అనేది పక్షపాతంగా, ఎదుటి వాళ్ళను తిట్టడం కోసమే, ఎదుటి వాళ్ళ మీద బురద చల్లడం కోసమే కొన్ని యూట్యూబ్ చానెల్స్ పనిచేస్తున్నాయి. తప్పుదోవ పట్టించే లేదా హానికరమైన కంటెంట్‌ను ఫిల్టర్ చేయడంలో ఒక వ్యవస్థ అవసరం. మీడియా అకాడమీ మాజీ ఛైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డిజిటల్ మీడియాకి అక్రిడేషన్ కోసం కొంత ఎక్స్ట్రెస్ జరిగిందని కానీ కేవలం వెబ్సైట్స్‌కే ఇవ్వగలిగామని అన్నారు.యూట్యూబ్ వార్తా ఛానెల్‌ల కోసం అక్రిడిటేషన్ సిస్టమ్‌ను అమలు చేయడం ఆచ రణాత్మక సవాళ్లను ఎదురుకొంటున్నదని పేరుకొన్నారు.ఈమధ్య యూట్యూబ్‌లో న్యూస్ కన్నా ఎక్కువగా ఎదుటి వాళ్ళను దూషించడం, అలాగే మిస్ లీడింగ్ థంబ్ నేయిల్స్ పెట్టడం జరుగుతుందని,వాటినికంట్రోల్ చేయాల్సినఅవసరముందని అన్నారు. "న్యూస్ ఛానల్"గా ఏది అర్హత పొందుతుందో మనం ఎలా నిర్వచించాలి? ఈ అక్రిడిటేషన్ ప్రభుత్వ సంస్థ, స్వతంత్ర నియంత్రణ సంస్థ లేదా యూట్యూబ్ ద్వారా జారీ చేయబడుతుందా? ఈ ఎంపికలలో ప్రతి ఒక్కటి నిష్పాక్షికత మరియు స్వేచ్ఛకు సంబంధించిన చిక్కులను కలిగి ఉంటుంది. అంతేకాకుండా, యూట్యూబ్ యొక్క ప్రపంచ స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే, ఏదైనా అక్రిడిటేషన్ సిస్టమ్ జర్నలిజం కోసం వివిధ దేశాల చట్టపరమైన మరియు సాంస్కృతిక ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఇది సరసత మరియు స్థిరత్వాన్ని నిర్ధారించడంలో సంక్లిష్టత యొక్క పొరలను జోడిస్తుందని హాజరైన పలువు వక్తలు పేరుకొన్నారు. కొందరు సబ్ స్క్రిప్షన్, వ్యూయర్ షిప్‌ని ప్రామాణికంగా తీసుకోవాలని తమ అభిప్రాయాలు చెప్పారు. మరి కొందరు అసలు సబ్ స్క్రిప్షన్, వ్యూయర్ షిప్ ని ప్రామాణికంగా తీసుకోకూడదు ఎందుకు అంటే అవి పైడ్ కాబట్టి అని నినదించారు. ఇంకొందరు వక్తలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డిజిటల్ మీడియా అంటే వెబ్సైట్స్ కి జారీ చేసిన ప్రామాణికాలను అనుసరించి కొన్ని కొత్త నిబంధనలు పెట్టాలని కోరారు.

టీజేఎస్ఎస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ యాలాల మాట్లాడుతూ యూట్యూబ్ చానెల్స్ వార్తల వ్యాప్తికి శక్తివంతమైన మాధ్యమంగా మారిందని వాటికి ఖచ్చితంగా అక్రిడేషన్ ఇవ్వాల్సిందే అని తెలిపారు. యూట్యూబ్ యొక్క బలాల్లో ఒకటి అది అందించే స్వేచ్ఛ అని మనం గుర్తించాలి అని తెలిపారు. సాంప్రదాయ మీడియా నిర్మాణాలు విధించిన అడ్డంకులు లేకుండా అట్టడుగున ఉన్న స్వరాలు, సిటిజన్ జర్నలిస్టులు మరియు అట్టడుగు ఉద్యమాలు తమ దృక్కోణాలను పంచుకోవడానికి వేదిక అయ్యిందని పేర్కొన్నారు. కాకపోతే యూట్యూబ్ లో కంటెంట్ మీద దృష్టి పెట్టాలని కోరారు. ప్రస్తుత కాలంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో కూడా మంచి చెడు రెండు ఉన్నట్టే, యూట్యూబ్ చానెల్స్ లో కూడా రెండు ఉన్నాయని. చెడు ఎక్కువగా ఉన్నదన్న కారణం చేత దాన్ని పక్కన పెట్టడం సరికాదని తెలిపారు. కాకపోతే ఎలాగైతే ప్రింట్ మీడియా కి ఆర్ఎన్ఐ, ఎలక్ట్రానిక్ మీడియాకి శాటిలైట్ లైసెన్సు ఉందో అలాగే యూట్యూబ్ చానెల్స్ కి కూడా ఒక రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉండాలని కోరారు. దాని కోసం ఐ %ఉ% పిఆర్ ఆధ్వర్యంలో డిఎంఆర్‌ని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని

అన్నారు. ఇం దులో 4 -పాయింట్ ఫార్ములా ప్రకారం రిజిస్ట్రేషన్ ఇవ్వాలని కోరారు. మొదటిది కంపెనీ రిజిస్ట్రేషన్ - అది ప్రైవేట్ లిమిటెడ్ అయినా, ఎల్ఎల్ పి అయినా అయి ఉండాలి. ఖచ్చితంగా ఎడి టోరియల్ బోర్డు అనేది ఉండాలి. రిపోర్టింగ్ వ్యవస్థ ఉండాలి. చివరగా డిఎంఆర్ చేశాక ఒక సంవత్సర కాలంగా ఆ సదరు చానెల్ నిర్వహించబడుతుండాలి. అందులో రోజుకి కనీసం 4 బుల్లిటన్లు, 60% పైగా న్యూస్ కంటెంట్ ఉండి ఉండాలి. అప్పుడే అక్రిడేషన్ అన్నది జారీ చేయాలని కోరారు. అక్రిడేషన్ జారితో చేతులు దులుపుకోవవద్దని ఆ చానెల్ ని, చానెల్ యొక్క కంటెంట్ ని మానిటర్ చేసే వ్యవస్థ ఉండాలని కోరారు. ప్రతి మూడు నెలలకు చానెల్ నిర్వహిస్తుందా లేక ఆపేసిందా అన్నది చూసి ఒకవేళ చానెల్ కనుక ఆపేసి ఉంటే వెంటనే అక్రిడేషన్ కాన్సెల్ చేయాలని కోరారు. రెండేళ్ల వరకు ఆ చానెల్ కి అనర్హత ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఆర్ఓ అయోధ్య రెడ్డి, ఐ , పిఆర్ జాయింట్ డైరెక్టర్ జగన్, ఆంధ్ర జ్యోతి ఎడిటర్ కే. శ్రీనివాస్, అమర్, నంగునూరి శేఖర్, సీనియర్ జర్నలిస్టులు, సుమన్ టీవి, ఐ డ్రీం టీవి, క్యూ న్యూస్, తెలుగు పాపులర్ టివి ప్రతినిధులు, పత్రిక ఎడిటర్లు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ...

ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

ప్రభుత్వాలు మారిన పేద విద్యార్థుల బతుకులు మారవా

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్

దేవరకొండ నీలగిరి వార్త

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ప్రజాతంత్ర బాధ్యులు నల్ల వెంకటయ్య ఈ దీక్షలో కూర్చున్న సభ్యులకు పూలమాలలు వేసి ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్నట్టుగా రాష్ట్రంలో 540 గురుకులాలు ఉంటే ఆ గురుకులాల సమస్యల ను పట్టించుకునే నాధుడే కరువయ్యారనిన్నారు స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకునే విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉంటే పై చదువులు ఎలా సాధ్యమని ఆవేదన వ్యక్తపరిచారు అదేవిధంగా సంక్షేమ వసతి గృహాలలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థులకు 33 రూపాయల అరవై పైసలు తోటి మూడు పూటల భోజనం పెట్టడం ద్వారా పౌష్టికాహారం ఎలా సాధ్యమవుతుంది న్నారు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మేస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు అత్యాచారాలు దొంగతనాలు చేసిన వారికి నిందితులకు 50పై చిలుకు రూపాయల తోటి మూడు పూట భోజనం పెడుతున్నారంటే విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ ఉన్నట్టుగా స్పష్టంగా కనబడుతుంది విద్యార్థుల సమస్యలు తెలియజేయడమంటే ఇంతవరకు కూడా కొత్త ప్రభుత్వం లో విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం చాలా దుర్మార్గమైన విషయమని తక్షణమే విద్యాశాఖ నియమించాలని అన్నారు, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ విద్యారంగా సమస్యలు పరిష్కరానికి చేసే ఈ దీక్ష ఇంతటితో ఆగదు ఈనెల 27 న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను ఐక్యం చేసి చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామన్నారు సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ,పొట్ల

రాకేష్,జిల్లెల్ల ఇద్ది రాములు,నెర్లపల్లి జైచరణ్,గోలి శివ,ఉంగరాలు శివయ్య, నేలపల్లి భాను,కావ్య,నందిని,మంజుల, మహేశ్వరి,రామావత్ చరణ్ తేజ్, మనోహర్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.